# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 299 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.18.02.2025 పేజీలు :6 వెల : రూ.4

## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆర్థప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి

## విదేశీ గడ్డపై భారత పౌరులకు జరుగుతున్న అవమానం, భారతదేశానికి అవమానం కాదా , మోడీ మౌనాన్ని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించిన కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17

వనదేవతల వారసురాలు, కాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క ట్విట్టర్ వేదికగా మోడీ మౌనాన్ని ఘాటుగా ప్రశ్నించారు. మంత్రి సీతక్క ట్విట్టర్లో పోస్ట్ చేస్తూ. దౌత్యం కేవలం ఒప్పందాల గురించి కాదు, అది భారతదేశ గౌరవానికి సంబంధించినది అని అన్నారు. విదేశాల్లో భారత పౌరులు అవమానానికి గురైనప్పుడు పీ.ఎం మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. వాణిజ్య చర్చలు ముఖ్యమైనవి, కానీ ప్రతి భారతీయునికి గౌరవం ఉంటుంది. భారతదేశ గౌరవాన్ని కాపాడాలని పి.ఎం మోడీ కి X పోస్ట్ ను ట్యాగ్ చేశారు

## కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలి




ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17

ఏపీపట్టభద్రుల ఎం ఎల్ సి ఎన్నికలకు ఎక్కువ సమయం లేదని, మూడు పార్టీల నాయకులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ప్రతి ఎన్నికా పరీక్ష లాంటిదేనని కూటమి అభ్యర్థులు గెలిచి తీరాలన్నారు. ఉమ్మడి గుంటూరు, కృష్ణా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు , కూటమి నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడారు.

## మాజీ సీఎం కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శుభాకాంక్షలు



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17

నేడు 71వ ఏడాదిలోకి అడుగుపెడుతున్న కేసీఆర్?కు బిఆర్ఎస్ రాజకీయ నాయకులు, ప్రముఖులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి, కూడా ఆయనకు సోషల్ మీడియా వేదికాగా శుభాకాంక్షలు తెలిపారు. ఇందులో భాగంగా. తెలంగాణ రాష్ట్రాన్ని10 ఏళ్ల పరిపాలించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు,జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,హార్దిక శుభా కాంక్షలు తెలియజేశారు. మరోవైపు, విదేశాలలోనూ కేసీఆర్ పుట్టినరోజు వేడు కలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీ, మెల్‌బోర్న్, అడిలైడ్, బ్రిస్బెన్ నగరాల్లో బీఆర్ఎస్ ఆస్ట్రేలియా అధ్యక్షుడు కాసర్ల నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బర్త్‌డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. యూకేలోనూ ఎన్నారై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో లండన్‌లో కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. అలాగే, యుఎస్ఏలోని బీఆర్ఎస్ ఎన్నారై విభాగం ఆధ్వర్యం లో పలు రక్తదాన శిబిరాలు నిర్వహించి, కేక్ కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ వేడుకలు కేసీఆర్ ప్రజా సేవలు, ఆలోచనలను గమనించి, ఆయనకు ప్రేమను, గౌరవాన్ని తెలుపు తున్న అభిమానులు కార్యకర్తలు వేడుకలు జరుపుతున్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో భూకంపం

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచన




న్యూ ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17

దేశ రాజధాని ఢిల్లీ, తోపాటు.. ఘజియాబాద్, నోయిడా, ప్రాంతాలలో సోమవారం తెల్లవారు జామున భూకంపం సంభవించింది. ఉదయం 5.36 గంటల ప్రాంతంలో ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాలలో రిక్టర్ స్కేలుపై 4.0 తీవ్రతతో ప్రకంపనలు సంభవించాయి. నేషనల్ సెంటర్ ఫర్ సీస్మో లజీ ప్రకారం, న్యూఢిల్లీ కేంద్రంగా భూకంపం ఐదు కిలోమీటర్ల లోతులో సంభవించింది. ధౌలా కువాన్‌లోని దుర్గాబాయి దేశ్‌ముఖ్ కాలేజ్ ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్ సమీపంలో భూకంప కేంద్రం ఉందని అధికారులు గుర్తించారు. అయితే దేశ రాజధానిలో భూకంపం సంభవించడం తో ప్రజలు తీవ్ర ఆందోళన కు గురయ్యారు. ఇళ్లు కంపించడంతో ఇళ్ల నుంచి బయటికి పరుగులు తీశారు.ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భూకంపం సంభవించిన కొన్ని గంటల తర్వాత, ప్రధాని స్పంది స్తూ.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భద్రతా జాగ్రత్తలు పాటిం చాలని కోరారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఎక్స్‌ట్విట్టర్,లో పోస్ట్ చేశారు. పోస్ట్‌లో.ఢిల్లీ, సమీప ప్రాంతాలలో ప్రకంపనలు సంభవించాయి. ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా ఉంటూ భద్రతా జాగ్రత్తలు పాటించాలి. మరిన్ని ప్రకంపనలు సంభవించే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను. అధికారు లు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు అని ప్రధాని అన్నారు.

## ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు

నివాస్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్ : ఢిల్లీ ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారాని ముహూర్తం ఖరారు అయింది. ఈనెల 20వ తేదీన ఆయనతో పాటు పలువురు మంత్రులు సరిగ్గా సాయంత్రం 4:30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కాగా, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార ఆప్‌ను ఓడించి.. బీజేపీ ఘన విజయం సాధించింది. దీంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై కాషాయ జెండా ఎగిరింది. 2019, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఢిల్లీలో ఉన్న 7 ఎంపీ సీట్లను బీజేపీ క్లీన్ స్వీప్ చేసినా.. రాష్ట్రంలో మాత్రం అధికారం చేపట్టలేకపోయింది.

## సబ్బు నాగయ్య ప్రజా కవి ఘన సన్మానం



శ్రీ పంచాక్షరయ్య గారి స్వగృహం
ఇరవెండి బూర్గంపాడు మండలం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం
ఫిబ్రవరి 16-02-2025
పంచాక్షరయ్య జీవన ప్రస్థానం
నవ నవతి మహోత్సవం ప్రత్యేక సంచిక
పుస్తకం ఆవిష్కరించారు ఆయనకు సాహిత్యం మీద ఎంతో ఆసక్తి ఉన్నది రాజకీయంగా కూడా చాలా గొప్ప పేరు ఉన్న వ్యక్తి అతను పేరు తెలియని వాళ్ళు ఎవరూ లేరు బహుమతిగ ఆయన
93వ జన్మ దినోత్సవ వేడుకల్లో
101 మంది కవులకు
వెయ్యి 116 నగదు బహుమతి ఇచ్చి
కవులకు ఘనంగా సన్మానం చేసినారు
అందులో భాగంగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం రాజుపేట గ్రామానికి చెందిన కవి రచయిత
సబ్బు నాగయ్యకి ఘనంగా తస్కరించారు




మరి ఈ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు మన విప్లవ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ గారు తెలుగు భాష ఉద్యమకారులు మండల బుద్ధ ప్రసాద్ గారు ఎమ్మెల్సీ తాత మధుగారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఏపీలో వింత వైరస్ తో మహిళ మృతి

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17



కొత్త వైరస్ లు కొత్త జబ్బు లు ఈ పేరు వింటేనే జనా లు హడలిపోతున్నారు. జీబిఎస్ వ్యాధి సోకిన కేసు లు ఏపీలో భయాందోళన లు కలిగిస్తున్నాయి. తాజాగా కమలమ్మ అనే ఓ 50ఏళ్ల మహిళ ఓ జబ్బు తో మరణించింది. దీంతో జనంలో మరింత భయం పెరిగింది. ప్రకాశం జిల్లాకు చెందిన కమలమ్మ రెండు రోజుల క్రితమే వ్యాధి లక్షణాలతో గుంటూరు జీజీహెచ్ లో చేరింది. చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మరణించినట్లు వైద్యులు చెప్పారు. రాష్ట్రంలో ఈ కొత్త వ్యాధి సోకి చనిపోయిన తొలి మహిళ ఇమే కావడంతో వైద్యులు కూడా టెన్షన్ పడుతున్నారు. ప్రజలను అప్రమత్త చేయడంతో పాటు జీబీఎస్ లక్షణాలు కనిపిస్తే వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరాలని సూచిస్తున్నారు. ఈ వ్యాధి సోకిన వారి సంఖ్య పెరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలో 17 మందిలో ఈ వ్యాధి లక్షణా లు ఉన్నట్లు గుర్తించగా.. గుంటూరు జీజీహెచ్ లోనే ఏడుగురు ట్రీట్ మెంట్ తీసుకుంటున్నారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. జీజీహెచ్ కు కమలమ్మను తీసుకువచ్చిన వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి న వైద్యులు ఇది జీబీఎస్ గా నిర్ధారించారు. అయితే ఈ వ్యాధి లక్షణాలు మరె వరిలో లేవని తేల్చారు. ఓ పక్క కోళ్లలో వచ్చిన బర్డ్ ఫ్లూ ఇప్పుడు మనుషుల్లో నూ గుర్తించారు. ఏలూరు జిల్లాలో ఓ వ్యక్తికి బర్డ్ ఫ్లూ లక్షణాలు బయట పడింది. వైద్యారోగ్యశాఖ అధికారులు ఈభయాం దోళనలో ఉండగానే మరోవైపు గులియన్ బారే సింద్రోమ్ తీవ్ర భయాందోళ నకు గురిచేస్తోంది. ఏపీకి పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కేరళ, పశ్చిమ బెంగాల్ లలో ఈ వ్యాధి ఇప్పటికే తీవ్ర కలవరం పుట్టించింది. ఇటీవల ఇది తెలంగాణ లోనూ ప్రవేశించింది. ఏపీలో ఏకంగా మొదటి మరణానికి కారణమైంది.

## మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు ఎమ్మెల్సీలకు ఛాన్స్?

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17

టి.జీ మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు ఎం.ఎల్.సి.లకు చోటు కల్పించాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తున్నట్లు సమాచారం. సీ.ఎంరేవంత్ తాజా ఢిల్లీ పర్యటనలో ఈ విషయంపై చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఖాళీగా ఉన్న 6 మంత్రి పదవుల్లో 4 ఎమ్మెల్యేలకు, 2 ఎమ్మెల్సీలకు కేటాయించనున్నట్లు గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. సీఎం రేవంత్కు అత్యంత నమ్మకమైన వరంగల్ నేతకు, ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మరో నేతకు ఈ అవకాశం దక్కొచ్చని సమాచారం.




## ఏపీలో గురుకులాల్లో ఇంటర్ ప్రవేశాలు దరఖాస్తులు ప్రారంభం

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 17 ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకులాల్లో 2025-26కు ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు మొదలయ్యాయి. మార్చి 15 వరకు అప్లై చేసుకోవచ్చు. బాలురకు 1,340, బాలికలకు 1,340 సీట్లు భర్తీ చేస్తారు. టెన్త్ పాసైన, ఈ ఏడాది పరీక్షలు రాయబోతున్నవారు అర్హులు. 31-8-2025 నాటికి వయసు 17 ఏళ్లకు మించరాదు. కుటుంబ వార్షికాదాయం రూ.లక్షలోపు ఉండాలి. ఏప్రిల్ 20న ప్రవేశ పరీక్ష ఉంటుంది.



# ఘనంగా 'కేత హాసిని' మొదటి పుట్టినరోజు వేడుకలు.






**కడప ,ఫిబ్రవరి, నివాస్ న్యూస్**

కడప పట్టణం , ఆదివారం నాడు 'కేత హాసిని మొదటి జన్మదిన రోజు సందర్భంగా పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేత సత్యరాజు కేత ప్రవల్లిక గారాల కుమార్తె హాసిని ' తన మొదటి పుట్టిన రోజు పురస్కరించుకొని కడప పట్టణం శ్రీ విజయ సేవ సమితి 'ఆశ్రమం లో కేక్ కట్ చేసి తదుపరి అందరికి పంచి పెట్టినారు . ఈ సందర్భంగా హాసినికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ విజయ సేవ సమితి చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ప్రతినిత్యం ఉత్సాహంతో ఉషారుగా అందరితో ప్రేమతో కలిసిమెలసి తత్త్వంతో.. అందరితో చక్కటి మానవ సంబంధాలు అభివృద్ధికి పాటుపడాలని అందుకు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఇక హాసిని పుట్టిన రోజు వేడుకలను, మిత్రులు, బంధువులు ఘనంగా నిర్వహించారు కేకులు కట్ చేసి అందరికి పంచి పెట్టినారు పసుపులేటి సరస్వతమ్మ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్ట్ సెక్రటరీ పసుపులేటి వినోద్ మాట్లాడుతూ మా ట్రస్ట్ పేదలకి అనాధలకి అబగ్యులకి సహాయం చేయడం లో ముందు వుంటుంది అలాగే మా ట్రస్ట్ చైర్మన్ పసుపులేటి పవన్ కుమార్ మేరకు కార్యక్రమలు చేస్తున్నాము ఈ ట్రస్ట్ గత 44 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం నిరుపేదలకి అన్నదానం చేస్తుంటాం ఇంకా చాలా చాలా సేవ కార్యక్రమలు కొనసాగిస్తున్నాము అని పసుపులేటి వినోద్ తెలియజేశారు ఈ కార్యక్రమం లో రవి కుమార్ సన్నీ చిన్న వీరయ్య శామీర్ బాషా బన్ని పసుపులేటి నాగేంద్రసురేంద్ర ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# మక్తల్ లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి.కేసీఆర్.జన్మదిన వేడుకలు





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా తెలంగాణ రాష్ట్ర మక్తల్ "గా" తొలి శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి" అదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధకుడు తెలంగాణ రాష్ట్ర రైతుల అపార భగీరథుడు తెలంగాణ రాష్ట్ర "గా"తొలి ముఖ్యమంత్రి వర్యులు "కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు.కెసిఆర్ జన్మదినం సందర్భంగా ఈరోజు మక్తల్లో ఘనంగా మొదటగా "శ్రీశ్రీశ్రీ పడమటి ఆంజనేయ స్వామి వారి దేవాలయం" లో "తెలంగాణ బాపు "కెసిఆర్ " పెరు మీద అర్చన కార్యక్రమం మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలు తదనంతరం మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు బ్రెడ్లు,పండ్లుపంపిణీ చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహా గౌడ్, మక్తల్ బి ఆర్ యస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ఎ.మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జె.చిన్నహన్మంతు, బి ఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి,మక్తల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సర్లు ఎం.డీ .అన్వర్ హుసేన్,జగ్గాలి రాములు, బి ఆర్ ఎస్ నాయకులు అనుగొండా గోవర్ధన్ రెడ్డి,గుడిగేండ్ల నర్సిరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జుట్ల. శంకర్,ఎండీ .మన్నాన్, కేటీఆర్ యువసేన ఎన్ బీ .నాయుడు, గుడిగేండ్ల సర్పంచ్ కృష్టన్న,తిరుపతయ్య,వెంకటేశ్వర రెడ్డి, ఎం డి మైమూద్,జుట్ల.సాగర్,చందాపూర్ అశోక్ గౌడ్, ఎం.డి .సాదిక్, గుంటి రఘు, కర్రేమ్,

ఆంజనేయులు, కుర్వ,ఎల్లప్ప,కుర్వ ఆంజనేయులు, కుర్వ వినోద్, అంబ్రెష్ కుమార్,శ్రావణ్, నర్సిములు,కరెంట్,గోవింద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీశైలం బయలుదేరిన వడ్వాట్ శివస్వాములు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణ పేట జిల్లా మాగనూర్ మండలం వడ్వాట్ గ్రామంలో నరేందర్ గురుస్వామి ఆధ్వర్యంలో మండల దీక్ష మాల ధరించిన శివస్వాములు సోమవారం ఉదయం కాలినడకన శ్రీశైలం బయలుదేరారు.సూర్యోదయనికి ముందు లేచి స్నానం ఆచరించి మల్లన్న స్వామికి అభిషేకం పుష్పర్చన బిల్వష్టకం చేసి స్వామివారి సేవాలో నిమగ్నమయ్యారు. అనంతరం మల్లన్న నామస్మరాణాలతో ఇరుముడి కట్టి నెత్తిన పెట్టి స్వామివారి భజన కీర్తనలతో బ్యాండ్ బజాలతో గ్రామంలోని పుర విధులలో ఊరేగింపుగా బయలుదేరి ఆంజనేయస్వామి దేవాలయం దగ్గరికి చేరుకొని స్వామివారి కి ప్రత్యేక పూజలు నిర్వహించరు. 41రోజులుగా మల్లన్న దీక్ష ధరించి ఎంతో భక్తి శ్రదాలతో నిష్టనియామలతో స్వామివారి నామస్మరణలను జపిస్తూ పాదయాత్రను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గురుస్వామి,జి అశోక్,జి కిష్టప్ప, జి శివరాం,విక్రమ్ సింహరెడ్డి,కాంతు గురుస్వామి,రాములు గురుస్వామి, చంద్రాములు, కుర్వ పూజారి,మేస్త్రి యాదయ్య గురుస్వామి,కృష్ణ రెడ్డి,బస్వరాజ్,ప్రభాకర్ రెడ్డి,నరేందర్ (బుజ్జి స్వామి) గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదినం సందర్భంగా మహా రక్తదాన శిబిరం లో పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు: పెద్ది



**నివాస్ న్యూస్ నర్సంపేట**

తెలంగాణ జాతి పిత – తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన మహారక్తదాన శిబిరం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ జాతి పిత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కేసిఆర్ 71వ జన్మదిన శుభ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రజలు ఘనంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. నర్సంపేట నియోజకవర్గం లోని ప్రతీ మండలంలో గ్రామాలల్లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు నర్సంపేట పట్టణంలో పెద్ద ఎత్తున మెగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది. ప్రత్యేకంగా ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త 3 మొక్కలు నాటి స్పూర్తి నివ్వడం కేసీఆర్ ఆనవాళ్లు లేకుంట చేస్తామనే ఒక అసమర్ధ పాలకులు ఎవరైతే ఉన్నారో వాళ్ళు కళ్ళు తెరవాల్సి ఉంది కేసీఆర్ ఇచ్చే అటువంటి స్పూర్తి ముందు రాజనీతి ముందు ఎవరు కూడా పనికి రారు అని చరిత్ర తెలియజేస్తుంది ప్రతీ పల్లెకు ప్రతి తండాకు వెళ్ళిన కేసీఆర్ పాటలు కెసిఆర్ చేసిన గుర్తులే కంటికి కనపడుతున్నాయి అందరూ కూడా వి0టున్నారు ఇప్పటికైనా నడుస్తున్నంటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు కళ్ళు తెరవాలి కేసీఆర్ ని అవమాన పరిస్తే ప్రజలు తిరగబడుతారు కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఏ ఒక్క పథకం కూడా చివర దాకా పూర్తి కాలేదు ప్రతి పథకాన్ని ఆరంభ శిరోత్సవంతోనే ప్రారంభించడం తర్వాత వదిలేయడం రోజుకొక నియామ నిబంధనలు పెట్టీ లబ్ధిదారులను ప్రజలను మోసం చేయడ0,అరిగోస పెట్టడం ఇబ్బందుల పాలు చేయడం ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై విశ్వాసం పూర్తిగా సన్నగిల్లింది మళ్ళీ ఖచ్చితంగా కెసిఆర్ ప్రభుత్వం వస్తది బి ఆర్ ఎస్ పాలనే వస్తది రాజకీయాలకతీతంగా రాష్ట్రవ్యాప్తంగా జరిగినటువంటి కెసిఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు

# కులగణన చేపట్టిన దమ్మున్న నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

## వివరాలు ఇవ్వనివారు రీసర్వే లో అందించాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం అన్ని వర్గాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ సూచనల మేరకు ఆయన ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గతంలో కేవలం ఆలోచన చేసేందుకు సైతం సాహసించని స్థాయిలో కులగణన సర్వే నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 50 రోజులపాటు దాదాపు లక్షకు మందికి పైగా ఎన్యుమరేటర్లు పాల్గొని 150 కుటుంబాలకు ఒక యూనిట్ గా తీసుకొని కులగణన సర్వేను నిర్వహించి విజయవంతంగా పూర్తి చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కుతుందని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 54 లక్షల జనాభా... 1 కోటి 15 లక్షల 17 వేల 457 కుటుంబాలు ఉండగా.. 1 కోటి 12 లక్షల 15 వేల 134 కుటుంబాల సర్వే పూర్తి చేశారని... కేవలం 3 లక్షల కుటుంబాల సర్వే మిగిలి ఉ ందని తెలిపారు. దాదాపు 96 శాతం సర్వే పూర్తి కాగా... మిగతా కుటుంబాలు అందుబాటులో లేక పోవడం, ఇతర కారణాల వల్ల సర్వేకు వివరాలు అందించలేదని తెలిపారు. అలాంటి కుటుంబాల కోసమే కులగణన సర్వేను మరోసారి నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని.. ఆ కుటుంబాలు తాజాగా జరుగుతున్న సర్వేలో వివరాలు అందించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అగ్రకులానికి చెందిన వ్యక్తి అయిన ఎలాంటి బేషజాలకు పోకుండా రాష్ట్రంలో పూర్తిస్థాయిలో కులగణన సర్వే చేపట్టి .. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు అగ్రకులాలు ఎంతమంది ఉన్నారో ఒక అధికారికంగా లెక్క తీసి అలాంటి లెక్కలను శాసనసభ వేదికగా అధికారికంగా ప్రకటించి సాహసోపేతమైన చర్య చేపట్టిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలియజేశారు. గతంలో ఎవ్వరు ఇలాంటి సాహసోపేత నిర్ణయం చేపట్టలేదని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కులగణన చేపట్టగా.. ప్రతిపక్షాలు ప్రతి చిన్న విషయాన్ని భూతద్దంలో చేసి చూపిస్తున్నాయని, ఇలాంటివి సరి కాదన్నారు. ఏదైనా సద్విమర్శ ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తే స్వాగతిస్తామని, అంతేగాని ప్రతి చిన్న విషయానికి విమర్శించడం తగదని అన్నారు. కులగణన సర్వే తో బీసీలకు 42% జనాభా ఉందని తెలిసిందని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీల సైతం వారికున్న జనాభా స్థాయిలో.. మేము ఎంత ఉంటే మాకు అంత అదే స్థాయిలో రిజర్వేషన్లు దక్కాలనే ఒక రకమైన డిమాండ్ ఉందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సైతం సహేతుకంగా చేపట్టి అన్ని వర్గాలకు సమ న్యాయం చేసేలా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, మందకృష్ణ మాదిగ సైతం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కొన్ని సూచనలు చేశారని వాటిని సైతం రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. గతంలో కేవలం కొన్ని గంటల వ్యవధిలో ఆగమేఘాల మీద సర్వే చేపట్టారని, అయితే సర్వే రిపోర్ట్ ను గత ప్రభుత్వం ఎన్నడూ అధికారికంగా విడుదల చేయలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పకడ్బందీగా 50 రోజులపాటు కులగణన సర్వే చేపట్టి శాసనసభలో అధికారికంగా ప్రవేశపెట్టి పూర్తిస్థాయిలో ఆమోద ముద్ర వేయించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు అందరికీ దక్కుతుందని అన్నారు. కుల గణన సర్వేలో మిగిలిపోయిన మూడు లక్షల కుటుంబాలు సైతం మరోసారి చేపడుతున్న సర్వేలో పూర్తి వివరాలు అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణారెడ్డి, చంద్రకాంత్ గౌడ్, రవికుమార్ యాదవ్, గణేష్ కుమార్, ఏ రవికుమార్, ఆనంద్ గౌడ్, కోళ్ళ వెంకటేష్, రాజప్ప గౌడ్, శివరాం రెడ్డి, కావలి ఆంజనేయులు, కావలి రాజేందర్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, వాకిటి భాస్కర్, ఆనంపల్లి రమేష్, శేఖర్, రాము ,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సుజేంద్ర శెట్టి నామినేషన్



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుని ఎన్నికలలో భాగంగా ఈరోజు హైద్రాబాద్ లోని ఆర్యవైశ్య మహాసభ భవనంలో నారాయణపేట జిల్లా ఆర్య వైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు కె సుజేంద్ర శెట్టి ఎన్నికల అధికారి తొడుపునురీ చంద్రపాల్ కి రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీకి నామినేషన్ పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మన జిల్లానాయకులు కల్వ శ్రీనివాసులు, పూరి వెంకటేష్, కె రవీందర్, పి రమేష్. పీ బస్వరాజ్ , పొగాకు సింహచలం పాల్గొన్నారు

# మన పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి కష్టపడి చదువుకోవాలి : జిల్లా కలెక్టర్



**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

సోమవారం మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్ లో ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కాలేజీ (బాలికలు)ని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఇది మొదటి మెట్టు అని, పరిస్థితులు ఎలా ఉన్నప్పటికి కష్టపడి చదువుకోవాలని, చదువే మంచి భవిష్యత్తును అందిస్తుందని పదవ తరగతి విద్యార్థినులకు సూచించారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏమి చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా ముందుకు వెళ్లాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతిలోని ప్రతి విద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తు విద్యకై అవసరమైన సలహాలను కలెక్టరు విద్యార్థులకు వివరించారు. కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని, విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. సిలబస్ పూరైందా అని, రివిజన్ ఎలా జరుగుతుందని, స్కూల్లో వసతులు ఏలా ఉన్నాయని, భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలలో టేబుల్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని కలెక్టరు ప్రిన్సిపల్ కు సూచించారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకొని, మెను చార్టును పరిశీలించారు. ఈరోజు మెనులో ఏమి వండారని అడిగి, వంటలను పరిశీలించారు. స్కూలు కాలేజీ కలిపి మొత్తం ఎంత మంది విద్యార్థులున్నారని, ఇంటర్ లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను పెంచాలని కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలోమేడ్చల్ తహాసీల్దార శైలజ,ఉపాధ్యాయులు, అధికారులు, పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి: జిల్లా అదనపు కలెక్టర్





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చల్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (77)ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# ఇసుక అక్రమ రవాణాపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మోపాలి ఇసుక రీచ్‌లను కలెక్టర్లు, ఎస్ పి.లు. తనిఖీ చేయాలి అక్రమ రవాణా, ఓవర్ లోడ్‌పై విజిలెన్స్, దాడులు చేయాలి ఆదాయాన్ని గండి కొట్టకుండా చర్యలు చేపట్టాలి సీఎం రేవంత్ రెడ్డి

# కాలువలో పడిన స్కూల్ బస్సు..విద్యార్థులకు గాయాలు



హైదరాబాద్ :**నివాస్ న్యూస్ ప్రతినిధి** హర్యానాలోని కైతాల్‌లో ఓ స్కూల్ బస్సు ప్రమాదానికి గురైంది. వేగంగా వెళ్తున్న స్కూల్ బస్సు ఒక్కసారిగి అదుపుతప్పి రోడ్డు పక్కనున్న కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో బస్సులో ఉన్న పలవురు విద్యార్థులకు గాయాలయ్యాయి. దాంతో వారిని చికిత్స నిమిత్తం హుటాహుటిన సమీప ఆస్పత్రికి తలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాలువలో నీళ్లు కొద్దిగా మాత్రమే ఉండటంతో పెనుముప్పు తప్పిందని అన్నారు.

# సూపర్ వాసుకి రైలు 295 బోగీలతో అత్యంత పొడవైనరైలు!



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

సాధారణంగా ఓ గూడ్స్ రైలుకు 25.. లేదా మహా అయితే 50 బోగీలు ఉంటాయి. కానీ ఇక్కడ ఈ రైలుకు ఉన్నది ఏకంగా 295 బోగీలు. ఈ భారీ అనకొండ ఏ ప్రాంతం నుంచి.. ఎక్కడి వరకు వెళ్తుందో ఇప్పుడు తెలుసుకుందామా.? ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌గా భారతీయ రైల్వే పేరుగాంచింది. ప్రతీ రోజూ సుమారు 4 కోట్ల మంది ప్రయాణీకులను తమ గమ్యస్థానాలకు చేరుస్తోంది ఇండియన్ రైల్వే. ప్రపంచంలోనే అతి ఎత్తైన వంతెనపై. అలాగే ప్రకృతి మధ్యలో నుంచి వెళ్లే రైళ్లు ఉన్నాయి. ఈ కోవలోనే భారతదేశంలో అత్యంత పొడవైన రైలు గురించి ఇప్పుడు తెలుసుకుందామా. సాధారణంగా ఓ గూడ్స్ రైలుకు 25. లేదా మహా అయితే 50 బోగీలు ఉంటాయి. కానీ ఇక్కడ ఈ రైలుకు ఉన్నది ఏకంగా 295 బోగీలు. ఈ భారీ అనకొండను లాగేందుకు 6 ఇంజిన్‌లు పని చేస్తాయి.

ఇంతకీ అదేంటంటే

సూపర్ వాసుకి! ఈ కార్గో రైలు పొడవు సుమారు 3.5 కిలోమీటర్లు. ఈ రైలుకు 15-20 కాదు ఏకంగా 295 కోచ్‌లు ఉన్నాయి. ఇక ఆ కోచ్‌లను లాగేందుకు 6 లోకోమోటివ్ ఇంజిన్లు పని చేస్తాయి. ఇంకా చెప్పాలంటే.. ఈ రైలు ఏ స్టేషన్ నుంచైనా దాటాలంటే.. దాదాపుగా గంట సమయం పడుతుంది. ఈ సూపర్ వాసుకి ట్రైన్ ద్వారా దేశంలోని వివిధ గనుల నుంచి సేకరించిన బొగ్గు పెద్ద విద్యుత్ ప్లాంట్లకు రవాణా చేయబడుతుంది. ఈ రైలు ఛత్తీస్‌గఢ్‌లోని కోర్బా నుంచి నాగ్‌పూర్‌లోని రాజ్‌నంద్‌గావ్ వరకు సుమారు 27 వేల టన్నుల బొగ్గును తీసుకెళుంది. ఈ రెండు నగరాల మధ్య ఉన్న దూరాన్ని సూపర్ వాసుకి ట్రైన్ దాదాపు 11.20 గంటల్లో కవర్ చేస్తుంది. శివుడి మెడలోని వాసుకి సర్పం పేరును ఈ రైలుకు పెట్టారు. వాసుకిని పాముల రాజుగా పిలుస్తారు. దేవతులు, రాక్షసుల మధ్య సాగరాన్ని మథించడానికి తాడుకు బదులుగా వాసుకిని ఉపయోగించారు. ఈ పొడవైన రైలు కూడా కదులుతున్నప్పుడు, అచ్చం వాసుకి పాములా కనిపిస్తుందట.

# గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయండి హలో గ్రామీణ వైద్యుడ చలో హైదరాబాద్

**నివాస్ న్యూస్ నర్సంపేట డివిజన్**




గ్రామీణ ప్రాంతాలలో ఆర్.ఎం.పి పి.ఎం.పి సేవలు ప్రజల ఆరోగ్యం కాపాడటానికి ఎంతో దోహదపడుతున్నాయి క్వాలిఫైడ్ డాక్టర్లు వెళ్లలేని మరుమూలల పల్లెలకు వెళ్లి ప్రజలకు ఆరోగ్య సౌకర్యాలు అందిస్తున్నారు, అనేక కష్టనష్టాల్లో గ్రామీణ వైద్యులు ప్రజలకు అండగా ఉంటున్నారు, ఈనాడు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వారు ఫేక్ డాక్టర్లని గ్రామీణ వైద్యులను బధనం చేస్తున్నారు. అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆర్ఎంపి పిఎంపీలకు ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని గ్రామీణ అనుభవా వైద్యుల సంఘాల ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు జరిగాయి. ఆ ఉద్యమాలకు స్పందించిన ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జీవో నెంబర్ 429 ప్రకారం 14 మందిని కమిటీగా ఏర్పాటు చేసి అన్ని అంశాలను చర్చించి ఆర్ఎంపి పిఎంపీలను కమ్యూనిటీ పారామెడిక్స్ గా శిక్షణ ఇచ్చి గుర్తింపు సర్టిఫికెట్ ఇవ్వాలని 1273/2009 లో జీవో ఇచ్చారు. ఈ జీవో ప్రకారం తెలంగాణలో వేలాది మంది గ్రామీణ వైద్యులు అప్లికేషన్ పెట్టుకోవడం జరిగింది. అందులో కొంతమందికి మాత్రమే శిక్షణ ఇవ్వడం పూర్తి అయినది. వేలాది మంది శిక్షణ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అకాల మరణం గ్రామీణ వైద్యులకు శాపముగా మారినది. తదుపరి ప్రభుత్వాల మార్పులు, బలోపేతమైన తెలంగాణ ఉద్యమం లో ఈ ప్రక్రియ మొత్తం ఆగిపోయినది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ వైద్యుల బతుకులు మారుతాయని గ్రామీణ వైద్యులకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ సాధన కోసం ఎంతో కృషి చేశారు. తెలంగాణ సాధించిన తర్వాత గ్రామీణ వైద్యులకు ఆశ నిరాశగా మిగిలిపోయినది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్.ఎం.పి పిఎంపీలను 429 జీవో ప్రకారం గుర్తింపు సర్టిఫికెట్లు ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. అధికారంలో వచ్చినా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ నిలబెట్టుకోవాలని అమలు చేయాలని గ్రామీణ వైద్యులకు జీవో నెంబర్ 1273/2009 ప్రకారం కమ్యూనిటీ పారామెడిక్స్ గా గుర్తింపును వెంటనే ఇవ్వాలని, శిక్షణ పొందిన 13000 మంది కమ్యూనిటీ మెడిక్స్ కు వెంటనే సర్టిఫికెట్ జారీ చేయాలని మిగతా గ్రామీణ వైద్యులకు తక్షణమే శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్ ఇవ్వాలని గ్రామీణ వైద్యులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, దాడులు నిలిపివేయాలని కోరడమైనది. ఈ ఆత్మ గౌరవ సభకు గ్రామాలలో వైద్య వృత్తిని చేపట్టిన ప్రతి గ్రామీణ వైద్యుడు సంఘాలకు అతీతంగా హాజరై ఈ మహాసభను విజయవంతం చేయవలసిందిగా అనుభవైద్యుల సంఘాల సమైక్య వరంగల్ జిల్లా కమిటీ కోరుచున్నది

# ఆర్టిఫిషియల్ జ్యువెలరీ మేకింగ్ కోర్సు మహిళలు నైపుణ్య అభివృద్ధికి దోహదపడుతుంది ఎ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కర్మాగారం





**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

జివిఎంసి 60వార్డు హనుమాన్ సంజీవ్ కాలనీలో సోమవారం కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ కర్మాగారం ఆర్థిక చేయూతతో మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడే ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఇందులో ఆర్టిఫిషియల్ జ్యువెలరీ మేకింగ్ కోర్సు ప్రథమంగా స్థానికంగా నివసిస్తున్న 30 మంది మహిళలను గుర్తిస్తూ 45 రోజులు పాటు శిక్షణ ఇవ్వనున్నారని కర్మాగార ప్రతినిధులు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డీజీఎం హెచ్ఆర్ విభాగం రెడ్డిపల్లి శ్రీనివాస్ రావు హాజరయ్యారు. స్థానిక మహిళలు ఆయనకు పుష్పగిచ్ఛిమిర్చి స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ కర్మాగారం పరిసర ప్రాంగణాలలో ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు సిఎస్ఆర్ నిధులతో మొదలయ్యాయని విద్యార్థి నుంచి వృద్ధుల వరకు అవసరమైన నీడ్స్ కర్మాగారం అందివ్వడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఇప్పటికే ?10 వైద్యం నుంచి ప్రతి పాఠశాలలో సైన్స్ ల్యాబ్లు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. నైతికంగా ప్రతి ఒక్కరు మరొకరిపై ఆధారపడకుండా స్వచ్ఛందంగా జీవనం కొనసాగించేందుకే కర్మాగారం ఆర్థిక చేయూత అందిస్తుందని ఆయన అన్నారు. ఇదివరకే 58వ వార్డులో బ్యూటీషన్ కోర్సు నందు శిక్షణ ఇస్తున్నామని అలాగే కొంతమంది మహిళలకు ఆటో కారు నడిపేందుకు శిక్షణ ఇస్తూ లైసెన్సు ఏర్పరుస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంలో మరింత బాధ్యతగా వ్యవహరించే అవకాశం ఉంటుందని వాళ్ళకి కర్మాగారం చేయూతనిస్తుందని తెలిపారు. హనుమాన్ సంజీవ్ కాలనీలో 30మంది మహిళలకు శిక్షణ ఇచ్చిశిక్షణ అనంతరం కోర్సు తాలూకు కిట్టు కూడాఅందజేయడం జరుగుతుందని తెలిపారు. సుమారు నాలుగు లక్షల రూపాయలు సిఎస్ఆర్ నిధులతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో శేషాపు వెంకటరమణ డిప్యూటీ మేనేజర్ ,సిఎస్ఆర్ వేణు హెచ్ఆర్ డిపార్ట్మెంట్,సిఎస్ఆర్ ప్రతినిధి,ధర్మాలవేణు గోపాలరెడ్డి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# ములుగు గడ్డపై పురుడు పోసుకున్న మంత్రి సీతక్క చొరవతో ఆదివాసి గూడెంలో విరబూసిన విద్య హక్కు చట్టం

## దేశానికి రోల్ మోడల్ గా ములుగు కంటైనర్ పాఠశాల కొరకు సీతక్క చేసిన కృషికి ప్రశంసల తో అభినందించిన కాంగ్రెస్ అధిష్టానం

**ములుగు నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**




సీతక్క కి చిన్నతనం నుండి చదువుపై మమకారం ఎక్కువ. కష్టాలను ఇష్టంగా మరల్చుకొని చదువును కొనసాగించింది అమే. చదువుతోపాటు తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకొని విద్యార్థి నాయకురాలిగా సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ప్రజల కొరకు తన జీవితాన్ని సమర్పించి జనశక్తి ఉద్యమంలో కీలక బాధ్యతలు చేపట్టినప్పటికి ఎన్ని సమస్యలు ఉన్నా చదువును మాత్రం వదలలేదు ఆమె. అందుకేనేమో విద్యావంతురాలైన సీతక్క ని చదువుల తల్లి అని పిలుస్తుంటారు ములుగు ప్రజలు. నేటికీ మంత్రి హోదాలో ఉన్న సీతక్క ఏసీ గదులకు పరిమితం కాకుండా అనుక్షణం ఆదివాసి గూడెలలో తిరుగుతూ వారి సమస్యలను పరిష్కరిస్తూ ఉంటారు. నేటికీ మంత్రి సీతక్క విద్యార్థినిగా తన చదువు కొనసాగిస్తున్నారంటే ఆమెకు చదువుపై ఉన్న మమకారం చెప్పనక్కర్లేదు. అదే కోవాలో చదువు విలువ తెలిసిన మంత్రి సీతక్క. ములుగు నియోజకవర్గంలోని బంగారు పల్లి లో కంటైనర్ పాఠశాలను ఏర్పాటు చేశారు. ములుగు లోని అటవీ ప్రాంతాలు, మారుమూల పల్లెల్లో శాశ్వత భవనాలు సాధ్యం కాని చోట కంటైనర్ పాఠశాలలు, ప్రాథమిక వైద్య కేంద్రాలను ఏర్పాటు చేస్తూ. ములుగు ప్రజల గుండెల్లో దేవతగా నిలిచారు. ఇప్పటికే రెండు స్కూల్స్, ఒక ఆసుపత్రి ఏర్పాటు చేశారు. మంత్రి సీతక్క, చొరవతో కంటైనర్ స్కూల్ విజయ గాదను కాంగ్రెస్ అధిష్టానంలో పోస్ట్ చేసింది. ఆటంకాలను అధిగమించి ప్రతి చిన్నారికి విద్యనందించడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం అంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. ప్రత్యేకించి ఆదివాసి గూడెంలో సీతక్క చొరవతో విరబూసిన విద్య హక్కు చట్టం అంటూ కితాబు ఇచ్చారు కాంగ్రెస్ హై కమాండ్.

# శ్రీ పెంటమాంబ అమ్మవారి వార్షిక పండుగ ఏర్పాట్లు, నిర్వాహనపై సర్వసభ్య సమావేశం





**గాజువాక, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలను తమ బిడ్డల వలే నిత్యం కంటికిరెప్పలా కాపాడుతూ ఉండేది గ్రామ దేవతలని,ఎంతో మహిమాన్వితమైన అమ్మవారు మన నెల్లిముక్కు మేజర్ పంచాయతీలో ఉన్న పద్నాలుగు గ్రామ ప్రజల గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పెంటమాంబ అమ్మవారని,అట్టి విశిష్టత కలిగిన అమ్మవారి వార్షిక మహోత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించడానికి ప్రతీ ఒక్కరు తమ సంపూర్ణ సహాయ సహకారాలను అందించాలని శ్రీశ్రీశ్రీ పెంటమాంబ ఆలయ కమిటీ డైరెక్టర్,ఉక్కు ఫ్యాక్టరీ నిర్వాసితుల సంఘం సీనియర్ నాయకులు,విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ(టీడీపీ)ఉపాధ్యక్షులు పులి వెంకటరమణారెడ్డి అన్నారు,గాజువాక నియోజకవర్గంలోనున్న మహా విశాఖ నగరపాలక సంస్థ జీవీఎంసీ 76వ వార్డు పరిధిలో పెదగంట్యాడ హౌసింగ్ బోర్డు కాలనీలో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ పెంటమాంబ ఆలయం ఆవరణలో ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఆలయ డైరెక్టర్ గొందేశి మహేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ మహత్తరమైన వేడుకలో వైయస్సార్సీపీ సీనియర్ నేత,ఆలయ డైరెక్టర్ గొందేశి అప్పలరెడ్డి,ఉన్నత విద్యావంతులు,ఆలయం డైరెక్టర్ కారపురెడ్డి నరసింహ రెడ్డి(కేఎన్ రెడ్డి),ఆలయం డైరెక్టర్లు గొందేశి సత్యారావు,యెల్లేటి శ్రీనివాసరావు,మొల్లి రమణ,గంట్యాడ పైడిరాజు,కోశాధికారులు పిట్ట కుంఛ్చారావు,ముద్దర్తి శ్రీరామమూర్తి,పాల అప్పారావు(పాతూరు),పులి రాజారెడ్డి,నీలాపు పరిదేశి,వెంపాడ వెంకటస్వామి,వెంపాడ గోవింద రెడ్డి,పాల అప్పలరెడ్డి,మాజీ సైనికులు దేవాడ కనక ఆనందరావు,పాల అప్పారావు,శ్రీ దుర్గా సప్లయర్స్ అధినేత దూడ సింహాచల రెడ్డి,శ్రీశ్రీశ్రీ సీతారాముల ఆలయ కమిటీ అధ్యక్షులు నీలాపు శ్రీనివాస రెడ్డి(ఫీరయ్య శ్రీను),వైయస్సార్సీపీ రాష్ట్ర సీనియర్ నేత గంట్యాడ గురుమూర్తి,ఉక్కు వైయస్సార్టీయూసీ మాజీ అధ్యక్షులు గొందేశి వెంకటరమణారెడ్డి(జీవీ రమణ),ఉక్కు ఐఎన్టీయూసీ సీనియర్ నేత దేవాడ నిరంజన్ రెడ్డి,ఉక్కు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు ధర్మాల అప్పలరెడ్డి,ప్రముఖ రంగస్థల సీనియర్ నటులు వైవీ రమణ,ప్రముఖ గుత్తేదారు గొందేశి శ్రీనివాస రెడ్డి,ప్రముఖ న్యాయవాది,టీడీపీ లీగల్ సెల్ కార్యదర్శి బసా అప్పలరెడ్డి,పిట్ట గురునాథరెడ్డి,పిట్ట సత్యనారాయణ రెడ్డి(బాంబు),గొందేశి పైడిరెడ్డి(అమ్మాలు),నీలాపు ప్రభాకర్ రెడ్డి,ధర్మాల యల్లయ్య రెడ్డి,నీలాపు చిన్న పరదేశి,వెంపాడ అప్పలరెడ్డి,పిట్ట నందకిషోర్ రెడ్డి,పాల అప్పారావు,గొందేశి రాము రెడ్డి(బిల్డర్),నీలాపు రమణ బాబు,నీలాపు అప్పన్న రెడ్డి,గొందేశి చిరంజీవి,చేట్ల రామారావు,సూపర్ మెకానిక్ గొందేశి సంతోష్ రెడ్డి,ధర్మాల సుబ్బారావు,పాల భూలోక రెడ్డి,నీలాపు అప్పలరెడ్డి,జీరు అప్పలస్వామి,పిట్ట రమణారెడ్డి,బసా గురప్ప రెడ్డి,గొందేశి రమణారెడ్డి,పులి చిన్న పెంటయ్య రెడ్డి,వెంపాడ అప్పలరెడ్డి(లాయర్),పాల రామలింగేశ్వర రెడ్డి,గొందేశి నాగిరెడ్డి,ముద్దర్తి రాము,కోరిబిల్లి గోవిందరావు,కోరిబిల్లి అప్పారావు,కోరిబిల్లి శ్రీనివాస రావు,పూడి హరీష్,పెదపూడి రాము,కాకినాడ పెంటయ్య,అంజూరి దీపక్,పాలిశెట్టి సూర్య వెంకట మహేష్,నీలాపు శ్రీనివాస రెడ్డి,నీలాపు శివశంకర్ రెడ్డి,ధర్మాల రామకృష్ణారెడ్డి,తోకాడ శ్రీనివాసరావు,బోయిన శ్రీనివాసరావు,కోన అప్పలరాజు,దూడ శంకర్ రెడ్డి,కోన అప్పలనాయుడు,చుక్క అప్పలరెడ్డి,వెంపాడ ఆనంద్ రెడ్డి,చుక్క ఆనంద్ రెడ్డి,ధర్మాల పైడిరెడ్డి,నీలాపు అప్పలరెడ్డి(ఎస్సై),దేవాడ శ్యామ్ రెడ్డి,నెల్లిముక్కు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నెల్లిముక్కు,అయ్యన్న పాలెం,పాత అయ్యన్న పాలెం,బాలచెఱువు,చీకువాని పాలెం,ధర్మాల వీధి,దల్లివాని పాలెం,దొమ్మేటి వీధి,దుర్గవాని పాలెం,నీలాపువీధి,చిన కోరాడ,తదితర పద్నాలుగు గ్రామాల నుంచి దొడ్డి పెద్దలు,ఆలయ కమిటీ ప్రతినిధులు,సభ్యులు,పుర ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నీ భార్యను నాకు ఇచ్చేయ్. జీవితాంతం సుఖంగా చూసుకుంటా మహిళ భర్త ఎదుట ప్రపోజల్ పెట్టిన ప్రియుడు

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17



పెళ్ళైన మహిళ భర్తతో 'నీ పెళ్లాన్ని నాకు ఇచ్చేయ్.. ఇద్దరం సంతోషంగా జీవిస్తాం' అంటూ ప్రియురాలు ఇంటి ముందు పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న ఘటన హైదరాబాద్‌లోని మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. విశాఖపట్టణం సమీపంలోని ఆనందపురానికి చెందిన ఇద్దరు దంపతులు.. సినిమాలపై మక్కువతో నాలుగేళ్ళ క్రితం హైదరాబాద్‌కు యూసఫ్‌గూడ పక్కన యాదగిరినగర్‌లో నివాసం ఉంటున్నారు. ఇరువురు జూనియర్ ఆర్టిస్టులుగా పనిచేస్తున్నారు. సదరు మహిళకు, సమీప గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సూర్యనారాయణ(43 ) అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త పెరగటంతో, ఐదు రోజుల క్రితం సూర్యనారాయణ ఏకంగా సదరు మహిళ ఇంటికి వచ్చి వాళ్ళింట్లోనే ఉంటున్నాడు.. 'నా భార్య, కొడుకు, కూతురు నన్ను పట్టించుకోవడం లేదు' అని వారితో చెప్పుకుంటూ బాధపడ్డాడు' ఈ క్రమంలోనే సూర్యనారాయణకు, సదరు మహిళకు మధ్య చనువు పెరిగింది. ఆమెపై ఇష్టం పెంచుకున్నారు. శనివారం రాత్రి మద్యం సేవించి ఇంటికొచ్చి తన మనస్సులో ఉన్నదంతా దంపతుల ముందే చెప్పేశాడు.'మీ ఆవిడ అంటే నాకు ప్రాణం. ఆవిడ నా గుండె. ఆమె లేకపోతే నేనుండలేను. నాకు మీ ఆవిడ కావాలి. ఆమెను నాకుఇచ్చేయ్.. నాతో పంపించు.. జీవితాంతం సంతోషంగా ఉండేలా మీ ఆవిడ్ని నేను చూసుకుంటా' అని ప్రియురాలి భర్తతో అన్నాడు. 'నా పెళ్ళాన్ని ఇవ్వమని నన్నే అడుగుతావా' అంటూ సదరు మహిళ భర్త ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం అతడ్ని ఇంటి నుంచి గెంటేశాడు. రాత్రి ఆ ఇంటి బయటే నిద్రించిన సూర్యనారాయణ ఆదివారం తెల్లవారుజామున యూసుఫ్ గూడ పోలీస్ బెటాలియన్ పెట్రోల్ బంకుకు వెళ్లి. పెట్రోల్‌ను కొని ప్రియురాలి ఇంటి ఎదుట.. పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. వెంటనే అప్రమత్తమైన స్థానికులు పోలీసులకు, అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. విషయం తెలిసిన వెంటనే స్పాట్‌కు వచ్చిన పోలీసులు.. అతన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సూర్యనారాయణ మృతి చెందాడు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# వెలిమెల గ్రామంలో ఘనంగా బీరప్ప స్వామి, మల్లన్న స్వామి జాతర

## -ఆ భగవంతుని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి కాట శ్రీనివాస్ గౌడ్





పటాన్ చెరు: ఫిబ్రవరి 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని వెలిమెల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి మరియు శ్రీ శ్రీ కామరతి సమేత బీరప్ప స్వామి వార్ల జాతర మహోత్సవాలు ఘనంగా సాగాయి. ఈ ఉత్సవంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారిని ఘనంగా సన్మానించారు.

# ఉపాధ్యాయునిపై పోక్సో కేసు నమోదు..

గాంధారి :గాంధారి మండలంలోని ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ టీచర్ గా పనిచేసే రమేష్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తన పాఠశాలలో చదువుకునే ఒక విద్యార్థినిపై అసభ్యకరంగా మాట్లాడుతుండేవాడు. అంతేకాక అసభ్యకరమైన చేష్టలు చేస్తూ.. సబ్జెక్టుకి సంబంధించిన విషయాలు ఫోన్ లో చెప్తానని చెప్పి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్ తీసుకున్నాడు. ఆ ఫోన్ కి అసభ్యకరంగా వాట్సాప్ మెసేజ్ చేయసాగాడు. ఈ విషయం బాలిక తల్లిదండ్రులకు తెలియజేసింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు.

# అతిపెద్ద మొక్కజొన్న కుంభకోణం

**అన్నదాతలకు అండగా నిలవాలని రాజకీయ పార్టీలకు పిలుపు**
**తహసీల్దార్ కార్యాలయం ఎదుట నష్టపరిహారం ఇప్పించాలని నినాదాలు చేసిన అన్నదాతలు**
**తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన మొక్కజొన్న రైతులు.**
**అన్ని కంపెనీల డీలర్ల బ్యాంక్ ఖాతాలు సీజ్ చేయాలి**
**సమగ్ర విచారణ చేపట్టాలి?**
**నష్టపరిహారం ఇప్పించాలని కోరిన ఏ ఎన్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**





**నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

హైటెక్ మొక్క జొన్న సీడ్ వేసి వాజేడు, వెంకటాపురం మండలాల రైతులు దారుణంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైటెక్ మొక్కజొన్న సీడ్ వేసి పంట నష్టపోయిన రైతులు నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో వెంకటాపురం తహసీల్దార్ లక్ష్మి రాజయ్య ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం నర్సింహా మూర్తి మాట్లాడుతూ మారుమూల. ఏజెన్సీ ప్రాంతాన్ని ఎంచుకొని అంతర్జాతీయ మొక్కజొన్న విత్తన కంపెనీలు గత కొన్ని ఏళ్లుగా మోసాలకు పాల్పడుతున్నారని తహసీల్దార్ కి తెలిపారు. తాయిలాండ్, జపాన్, అమెరికా వంటి దేశాల లో తయారు చేసిన విత్తనాలను పరీక్షించడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకొని అధిక దిగుబడులు వస్తాయని రైతులకు ఆశలు చూపెట్టి నష్టపోయేలా చేస్తున్నట్లు తెలియజేసారు. పరీక్షలో సక్సెస్ అయిన విత్తనాల ని ఇక్కడ ఇవ్వకుండా, తమ దేశాల్లో వ్యవసాయానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒప్పంద వ్యవసాయం అంటే కంపెనికి, రైతుకు మధ్య జరగాలి. కానీ దళారీకి కంపెనికి మధ్య ఒప్పందం జరగడం ఏమిటని ప్రశ్నించారు. టన్ను ఇంతని కంపెనీ నిర్ణయించిన ధరకు బదులుగా తక్కువ ధరను నిర్ణయించి రైతుకు నష్టం చేయడం పైన ఆయన మండిపడ్డారు. అసలు కంపెనీలు ఎంత ధర నిర్ణయిస్తోంది అనేది రైతుకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోతే కంపెనీ ఎంత చెల్లించ నుంది అనేది, కంపెనీలు రైతుకు ఎటువంటి సదుపాయాలు కల్పిస్తున్నాయో కూడా రైతు కు తెలవాలని డిమాండ్ చేసారు. ఆరుగాలం కష్టపడి పని చేస్తే చివరికి నష్టాన్ని చవి చూడాల్సిన దుస్థితి వచ్చిందని మొక్కజొన్న రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆవేదన చెందినారు. సంబంధిత డీలర్ కి కాల్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అన్నదాతలు తమ గోడు వెళ్ళబుచ్చారు. హైటెక్ మొక్క జొన్న ఆర్గనైజర్ జాడ లేదని, తమకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్ ని కోరినారు. గత ఐదు ఏళ్ల నుండి సింజెంట, మోన్సెంట, పోయినీర్ వంటి బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను దగా చేస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీల డీలర్ల యొక్క బ్యాంక్ ఖాతాలు, తమ కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలు తక్షణమే సీజ్ చేయాలని తహసీల్దార్ కి కోరినారు. రైతుల ఖాతాలో పడాల్సిన కోట్ల రూపాయలు తమ ఖాతాలో జమ చేసుకొని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని తెలిపారు. డీలర్ల బ్యాంక్ ఖాతాలు ఆడిట్ చేయాలని సూచించారు. ఈ అవినీతి బాగోతం లో వ్యవసాయ అధికారుల హస్తం ఉందన్నారు. నకిలీ విత్తనాలను, మందులను అరికట్టే బాధ్యత వ్యవసాయ అధికారుల పైన ఉందన్నారు. కంపెనీలు ఇచ్చే ఆఫర్లకు కక్కుర్తి పడి రైతులకు అన్యాయం చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎకరానికి యాభై వేల రూపాయలు కౌలు, ఎకరానికి లక్ష యాభై వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లించాలని ఫిర్యాదు లో కోరినారు. కంపెనీ డీలర్ ని, కంపెనీ వారిని పిలిచి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమం లో బర్లగూడెం, మొరుమూరు, మరికాల, రాచపల్లి, పాత్రపురం పంచాయతీ ల మొక్కజొన్న బాధిత రైతులు పాల్గొన్నారు.

# ప్రజల పై మల్లన్న స్వామి దీవెనలు ఉండాలి

**-జాతర మహోత్సవాలతో గ్రామాలలో ఆధ్యాత్మిక వాతావరణం: నీలం మధు ముదిరాజ్**





పటాన్ చెరు ఫిబ్రవరి 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లికార్జున స్వామి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నీలం. మల్లన్నస్వామి దీవెనలు ప్రజలపై ఉండి తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం పన్యాల గ్రామంలో జరుగుతున్న మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నిర్వాహకులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ జాతరలు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి ని ప్రతిబింబిస్తాయని తెలిపారు. గ్రామాల్లో జరిగే ఉత్సవాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడంతో పాటు ప్రజలంతా ఐక్యమత్యంగా కలిసి ఉంటారన్నారు. ఆ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, హత్నూర మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకర్రే కృష్ణ,మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, హకీమ్, ఆంజనేయులు, మందీప్, పెద్దగొల్ల మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, జాతర నిర్వాహకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తాజా మాజీ కౌన్సిలర్ శ్రీమతి లావణ్య శశిధర్ రెడ్డి దంపతులకు ఆత్మీయ ఘన సన్మానం






అమీనుపూర్: ఫిబ్రవరి 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

అమీనుపూర్ మున్సిపాలిటీ 13 వార్డు పరిధిలోని మల్లారెడ్డి నగర్ కాలనీలో జరిగిన ఆత్మీయ సభలో అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జి.శశిధర్ రెడ్డి గారు, తాజా మాజీ కౌన్సిలర్ శ్రీమతి జి. లావణ్య దంపతులను మల్లారెడ్డి నగర్ కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కాటా శీనన్న నాయకత్వంలో అయిదు సంవత్సరాల తమ పదవీ కాలంలో 13 వార్డులో ముఖ్యంగా మల్లారెడ్డి నగర్ కాలనీలో ఎక్కువ పనులు పూర్తి చేసి తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. అన్ని రోడ్లను సి సి రోడ్లు వేయించడం, డ్రైనేజీ లైన్స్, మంచి నీటి పైప్స్ వేయించడం, 15 లక్షల రూపాయల సొంత నిధులతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి కాలనీవాసుల అభిమానాన్ని పొందిన తాజా మాజీ కౌన్సిలర్ శ్రీమతి జి. లావణ్య శశిధర్ రెడ్డి దంపతులు ఎప్పటికీ గుర్తుంటారని కాలనీవాసులు అన్నారు. మీరు ఆశీర్వదిస్తే రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేయటానికి సంసిద్ధంగా వున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని నాయకులు, కాలని ప్రజలు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా అధ్యక్షుని అధ్యక్షతన వివిధ జిల్లాల అధ్యక్షులు, మండల అధ్యక్షుల సమావేశం



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

ఈ కార్యక్రమానికి నిజామాబాద్,మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, బీజేపీ ఎం ఎల్ సి. అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమానికి భాగంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కుమార్ రెడ్డిని , మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు నగేష్ , భాజపా ఎమ్మెల్యే లు వెంకటరమణా రెడ్డి, పాల్వాయి హరీష్ బాబు, ఎన్నికల ఇంచార్జి అదిలాబాద్ శాసన సభ్యులు పాయల్ శంకర్ , సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఇతర జిల్లా పదాధికారుల, మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కుంభమేళాలో బ్రాహ్మణులకు వస్త్రదానం చేసిన మంత్రి లోకేశ్ దంపతులు




**ప్రయోగరాజ్/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

యూపీలోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా నేడు కుటుంబ సమేతంగా తరలి వెళ్లిన ఏపీ మంత్రి నారా లోకేశ్ త్రివేణీ సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించిన వైనం ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి దంపతులు బ్రాహ్మణులకు వస్త్రదానం చేశారు. పూర్వీకులకు మోక్షమార్గాన్ని ప్రసాదించాలంటూ గంగాదేవిని ప్రార్థించారు. కుంభమేళా ప్రాంగణంలో ప్రతిధ్వనించే కీర్తనలు, నదీ సంగమం వద్ద పవిత్ర పూజల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో లోకేశ్ దంపతులు మమేకమయ్యారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదు... ఇది భారతదేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం అని. నమ్మకం, ఆచారాలు, ఆధ్యాత్మిక జ్ఞానంతో ముడిపడి ఉన్న శక్తిమంతమైన వేడుక అని లోకేశ్ పేర్కొన్నారు. మానవత్వం, ఆధ్యాత్మికత మధ్య సంబంధాన్ని, లోతుగా నాటుకుపోయిన భారతజాతి విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. పవిత్ర నదుల్లో ఆచరించే స్నానం, దానం, హృదయ పూర్వకమైన భక్తి మోక్ష మార్గాన్ని చూపిస్తాయని కోట్లాదిమంది నమ్మకమని అభిప్రాయపడ్డారు. కుంభమేళాలో స్నానాలు, పూజాధికాల అనంతరం లోకేశ్ దంపతులు కాశీ విశ్వేశ్వరుని ఆలయాన్ని సందర్శించేందుకు వారణాసి బయలుదేరి వెళ్లారు.

# సంత్ సేవలాల్ మహారాజ్ ఆశయాల సాధన కోసం కృషి చేయాలి: టిజిటిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్

**నివాస్ న్యూస్ లక్ష్మీదేవి పల్లి**



లక్ష్మీదేవి పల్లి మండలం టిజిటిటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా భోగ్ బండారో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ...సంత్ సేవాలాల్ బంజార జాతి అభివృద్ధికి ఎనలేని కృషి చేశారనీ....ఆయన బోధనలు అందరికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ బిచ్చా నాయక్, హథిరాం నాయక్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వాంకుడోత్ జ్యోతి, రాష్ట్ర నాయకులు బాలు నాయక్, భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్న,జిల్లా గౌరవ అధ్యక్షులు వి.రమేష్ బాబు,గౌరవ సలహా దారుడు మోహన్ లాల్, జిల్లా నాయకులు రామ్ చందర్, లక్ష్మీదేవి పల్లి మండలం అధ్యక్షులు కబీర్ దాస్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్,రమేష్, ఏ.మోహన్, మోహన్ లకపతి, లక్ష్మణ్,రాంజీ,భీక్య, తారాచంద్,రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్ జన్మదిన శుభాకాంక్షలు

## గడీల శ్రీకాంత్ గౌడ్





పటాన్ చెరు: ఫిబ్రవరి 17 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

బిఆర్ఎస్ అధినేత తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలో భాగంగా పటాన్ చేరు నియోజకవర్గం రుద్రారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేసీఆర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం కేక్ కట్ చేసిన పటాన్ చేరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాల గడ్డపై ఉద్భవించిన వీర పుత్రుడు స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమ వీరుడు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతున్న అవిశ్రాంతి శ్రామికుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం అనే కలను రాజ్యాంగ బద్ధమైన పోరాటం ద్వారా నిజం చేసి దేశంలోనే మన రాష్ట్రాన్ని దశాబ్ద కాలంలో అదర్శవంతంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్ దే. ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ బిఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ గారు,మాజీ వార్డు సభ్యులు పాపి రెడ్డి, నాయికోటి శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు వెంకటేష్, కార్యకర్తలు నవీన్ గౌడ్, నరేష్ గౌడ్, కుర్మ శ్రీనివాస్, జొన్నాడ శ్రీనివాస్, ఎండీ కలీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి రాకుండా సేవ చేస్తా కేశినేని క్లారిటీ !

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**



బీజేపీలో చేరబోతున్నారని అందుకే అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తున్నారని జరుగుతున్న ప్రచారంపై మాజీ ఎంపీ కేశినేని నాని క్లారిటీ ఇచ్చారు. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నానని గతంలో చేసిన ప్రకటనలో ఇప్పటికీ మార్పు లేదని.. దానికే కట్టుబడి ఉన్నానని ప్రకటించారు. అదే సమయంలో ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాలే అవసరం లేదని తాను నమ్ముతానన్నారు. విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ప్రజలకు తాను అందుబాటులో ఉంటానని.. వారి కోసం తన ప్రజా సేవ కొనసాగుతుందన్నారు. కుల, మత , రాజకీయాలకు భిన్నంగా విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ప్రజలకు తన సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. దీనికి రాజకీయంతో.. రాజకీయ పార్టీలతో సంబంధం ఉండదన్నారు. ప్రస్తుతం మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా బేస్ లెస్ అని వాటిని నమ్మవద్దని కోరారు. తనకు సాధ్యమైనంతగా విజయవాడ అభివృద్ధికి ప్రయత్నం చేయడమే తన భవిష్యత్ కార్యాచరణ అని స్పష్టం చేశారు. ఈ ప్రయాణంలో సహకరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. తన కమిటీ మెంట్ ను ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. కేశినేని నాని ఇప్పటికైతే ఏ రాజకీయ పార్టీలోనూ చేరడం లేదని చెప్పారు. కానీ ప్రజాసేవ పేరుతో ఆయన ప్రజల్లోకి వెళ్లేందుకు నిర్ణయించుకున్నారు. రేపటి రోజున ప్రజలంతా తనను మళ్లీ రాజకీయంగా యాక్టివ్ కావాలని కోరుకుంటున్నారని చెప్పి ఆయన ఏదో ఓ పార్టీలో చేరే అవకాశం ఉంది. అందు కోసమే ఆయన ఈ తరహా గ్రౌండ్ ప్రిపరేషన్ అని సులువుగానె అర్థం చేసుకోవచ్చు.

# విధుల్లో చేరుతున్న డీఎస్సీ 2008 ఉపాధ్యాయులు

అశ్వారావుపేట :డీఎస్సీ 2008 అభ్యర్థులు కోర్టు తీర్పుతో ఉపాధ్యాయులుగా నియమితులు అయ్యారు. మండలానికి 13 మందిని కేటాయించారు. సోమవారం 9 మంది విధుల్లో చేరారు.ఈ మేరకు ఎం.ఈ.ఓ ప్రసాద్ రావు జాయినింగ్ రిపోర్ట్ ను స్వీకరించారు. ఇందులో ఏజెన్సీ లో నలుగురు,మైదానం ప్రాంతంలో అయిదుగురు ఎస్జీటీ లు కాంట్రాక్ట్ పద్దతిలో విధుల్లో చేరినట్లు ఎం.ఈ.ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హెచ్ ఎస్ (బాలికల ) ప్రధానోపాధ్యాయులు సీ హెచ్ వెంకయ్య,సీఆర్పీ ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడి సహాయార్థం రూ.50 వేలు విరాళాలు సేకరణ..

అశ్వారావుపేట : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబానికి సహాయం చేయాలనే సేవా దృక్పథంతో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు.సేకరించిన మొత్తాన్ని క్షతగాత్రుడి కుటుంబానికి శనివారం అందజేశారు.అశ్వారావుపేట పట్టణంలోని చిన్నంశెట్టి బజారుకు చెందిన మన్యం శివ ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు.వీరిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడుని ఆశ్రయించగా మన అశ్వారావుపేట, మున్నూరు కాపు సంఘం వాట్సప్ గ్రూపుల ద్వారా విరాళాలను సేకరించి రూ.50 వేలు ను శనివారం బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి అందజేశారు.

# పిడుగురాళ్ల మున్సిపాలిటీ తెలుగుదేశం కైవసం




**ఏపీ పిడుగురాళ్ల నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

తెలుగుదేశంలో చేరిన 16 మంది వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం కండువా కప్పుకున్న మున్సిపల్ ఛైర్మన్ కొత్త చిన్న సుబ్బారావు ఇవాళ జరిగిన ఉప ఎన్నికల్లో వైస్ ఛైర్మన్ పదవి దక్కించుకున్న ఉన్నం భారతి

# కేసీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి నారా లోకేష్.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మంత్రి లోకేష్ ఆకాంక్ష.

# బస్సు భవన్ లో రివ్యూ మీటింగ్ కి విచ్చేసిన భారత ప్రభుత్వ జాతీయ గిరిజన కమీషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు.....







**హైదరాబాద్:- నివాస్ న్యూస్**

హైదరాబాదులో ఈ రోజు బస్సు భవన్ లో రివ్యూ మీటింగ్ కి విచ్చేసిన భారత ప్రభుత్వ జాతీయ గిరిజన కమీషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ని కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు లావుడియా గోవర్ధన్. ఈ కార్యక్రమంలో మూడ్ రమేష్ నాయక్ ,లకావత్ సంతోష్ కుమార్ ,లావుడ్య గోవర్ధన్ నాయక్,జాటోత్ రవి కుమార్ నాయక్, మునావత్ సీతారాం నాయక్ పాల్గొన్నారు.

# రూ.2583 కోట్లతో తెలంగాణ నూతన హైకోర్టు భవన నిర్మాణం



100 ఎకరాల్లో 10 బ్లాకులతో నూతన భవనం ఒకేసారి 2,800 కార్లు నిలిపేలా పార్కింగ్ సదుపాయం ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీ నమూనాలో ప్రవేశ ద్వారం....

# శ్రీశైలం మల్లన్న బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



**అమరావతి, నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును. భ్రమరాంభ మల్లికార్జున స్వామి ఆలయ ఈవో ఎం.శ్రీనివాసరావు, పండితులు, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆహ్వానించారు. శ్రీశైలం మహాక్షేత్రంలో ఈనెల 19వ తేదీ నుంచి మార్చి 1 వరకు మహోత్సవాలు జరుగుతున్నాయని సీఎంకు తెలిపారు. బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం చంద్రబాబును ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీఎంకు ఆలయ పండితులు స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు

# జనసేన ఆవిర్భావ వేడుకలు.


జనసేన JANASENA

17.02.2025

**మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు**

జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలను మార్చి 14వ తేదీన నిర్వహిస్తారు. పిఠాపురంలో ఈ వేడుకలను చేపట్టాలని పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కల్యాణ్ గారు నిర్ణయించారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం స్ట్రయిక్ రేట్ తో జనసేన విజయ బావుటా ఎగుర వేసింది. ఎన్నికల అనంతరం నిర్వహిస్తున్న ఆవిర్భావ సభ ఇది.

ఇట్లు

(పి.హరిప్రసాద్)

జనసేన అధ్యక్షులకు రాజకీయకార్యదర్శి

జనసేన కేంద్ర కార్యాలయం, మంగళగిరి.

ANDHRA PRADESH
D.NO. 11-1402, Sri Lakshmi Narasimha Colony,
Mangalagiri, Andhra Pradesh - 522503, India

TELANGANA
Plot No. 72, Prashasan Nagar,
Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India.
Contact : 91-40-23545990

www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**

మార్చి 14న పిఠాపురంలో జనసేన ఆవిర్భావ వేడుకలు నిర్ణయించడమైనది

# ఆవిర్భావ దినోత్సవానికి జనసేన భారీ సన్నాహాలు

జనసేన

జనసేన పార్టీ ఆవిర్భావ సభను మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పదేళ్ల పాటు ఎన్నో ఇబ్బందులు పడిన తర్వాత జనసేన పార్టీ చిరస్మరణీయమైన విజయాలను అందుకుంది. అందుకే ఈ సారి ఆవిర్భావ వేడుకల్ని అత్యంత భారీగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకు పిఠాపురం అయితేనే సరైన వేదిక అనుకున్న పార్టీ పెద్దలు వేదికను ఎప్పుడో ఖరారు చేశారు. ఇప్పుడు సమయం దగ్గర పడుతూండటంతో సన్నాహాలు ప్రారంభించారు. పార్టీ ప్లీనరీతో పాటు ఆవిర్భావ సభను నిర్వహించే అవకాశం ఉంది. వందకు వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించిన పార్టీగా జనసేన పార్టీ రికార్డులకు ఎక్కింది. ఈ విజయాన్ని నెత్తికెక్కించుకోకుండా..భవిష్యత్ లో పార్టీని మరింతగా బలోపేతం చేసుకునేలా చేయడం, రాష్ట్ర పునర్ నిర్మాణంలో జనసేన పార్టీ పోషించే పాత్రతో పాటు..సోషల్ మీడియా విషయంలో జనసైనికులు నిర్వర్తించాల్సిన బాధ్యతల విషయంపైనా ఈ వేదికగా దిశానిర్దేసం చేసే అవకాశం ఉంది. పవన్ కల్యాణ్ తన పార్టీ భవిష్యత్ విషయంలో క్యాడర్ ను దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సారి కీలక ప్రకటనలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. గురి పెట్టిన లక్ష్యాన్ని అందుకునేలా సరైన దిశానిర్దేశం చేయనున్నారు. ఇప్పటికే జనసేన ఆవిర్భావ సభ కోసం కమిటీలను నియమించారు.

# హైదరాబాద్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం



హైదరాబాద్ నివాస్ న్యూస్ ప్రతినిధి :-

జూబ్లీహిల్స్ రోడ్ నెం.45లోని ఆలివ్ బిస్ట్రో పబ్‌లో డ్రగ్స్ పార్టీ పక్కా సమాచారంతో ఆలివ్ బిస్ట్రో పబ్ పై దాడి చేసిన పోలీసులు 20 మందికి డ్రగ్స్ పరీక్షలు,

ఒకరికి పాజిటివ్ డ్రగ్ పరీక్షలో పాజిటివ్ వచ్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మాదాపూర్ పోలీసులు...

# అలాంటి అధికారులు ఇప్పుడు కనిపించడంలేదు సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**




హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమం లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి అప్పట్లో అధికారులు నేతలకు దిశానిర్దేశం చేసేవారని వెల్లడి తప్పులు చేద్దాం అని చెప్పేవాళ్లే ఎక్కువయ్యారని చమత్కారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎం.గోపాలకృష్ణ రాసిన లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి పుస్తకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఐఏఎస్ అధికారుల సంఘం కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ. జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ గా, మండలి సభ్యుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు సీఎంగా అనేకమంది అధికారులను చూస్తూ వస్తున్నానని తెలిపారు. అప్పట్లో అధికారులు ప్రజల మధ్యనే గడిపేవారని అన్నారు. ప్రజాసేవ దిశగా నాయకులకు ఆ అధికారులు దిశానిర్దేశం చేసేవారని వివరించారు. ప్రజలను ఆనందింపజేసేందుకు నేతలు అనేక హామీలు ఇస్తుంటారని, కానీ ఆ హామీల సాధ్యాసాధ్యాలు, లోటుపాట్లను వివరించి నేతలను సరైన దారిలో నడిపించాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అలాంటి అధికారులు కనిపించడంలేదని విచారం వ్యక్తం చేశారు. తప్పు చేయొద్దు అని చెప్పేవాళ్లకంటే... మూడు తప్పులు చేద్దాం అని చెప్పేవారే ఎక్కువగా ఉన్నారని సరదాగా వ్యాఖ్యానించారు. కొత్త అధికారులు సీనియర్లను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. అధికారులు ఏసీ గదుల్లో ఉంటే పాలన ముందుకు వెళ్లదని, అధికారులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని హితవు పలికారు.

# రేపు వల్లభనేని వంశీని కలవనున్న జగన్ జైల్లో వంశీ సెల్ వద్ద భద్రత పెంపు

**విజయవాడ నివాస్ న్యూస్ ఫిబ్రవరి 17**




కిడ్నాప్ కేసులో రిమాండ్ లో ఉన్న వల్లభనేని వంశీ రేపు ములాఖత్ లో వంశీని కలవనున్న జగన్ వంశీ సెల్ వద్ద అడ్డంగా వస్త్రాన్ని కట్టిన జైలు అధికారులు గన్నవరం టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసిన కేసులో వైసీపీ నేత వల్లభనేని వంశీ రిమాండ్ లో ఉన్న సంగతి తెలిసిందే. వంశీ అరెస్ట్ వ్యవహారం ఏపీ రాజకీయాల్లో ప్రకంపనలు పుట్టిస్తోంది. మరోవైపు, విజయవాడ జిల్లా కారాగారంలో ఉన్న వంశీని వైసీపీ అధినేత జగన్ రేపు కలవనున్నారు. ప్రస్తుతం బెంగళూరులో ఉన్న జగన్ రేపు విజయవాడకు రానున్నారు. విజయవాడ చేరుకున్న తర్వాత నేరుగా ఆయన జైలుకు వెళ్లి, ములాఖత్ లో వంశీని కలుస్తారు. మరోవైపు, జైల్లో వంశీని ఉంచిన సెల్ వద్ద భద్రతను పెంచారు. అదనంగా గార్డులను నియమించారు. తోటి ఖైదీలు అక్కడకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సెల్ వద్ద అడ్డంగా ఒక వస్త్రాన్ని కట్టారు. జైల్లో బ్లేడ్ బ్యాచ్, గంజాయి కేసుల నిందితులు ఉండటంతో.వారి నుంచి వంశీకి హాని కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి








ది:-17/2/2025 పాలేరు నియోజకవర్గం, కూసుమంచి మండలం ఎం ఎల్ ఏ క్యాంప్ కార్యాలయం పక్కన శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్286 వ జయంతి సందర్భంగా,గుడి నిర్వహణ కార్యక్రమంలో పాల్గొని శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ నూతన గుడిపూజా కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుంబురు దయాకర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ .

# గుండ్ల సింగారంలో ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు రెండో డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది







హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 15 (న్యూస్) ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక మాజీ కార్పొరేటర్ కల్పన సింగ్ లాల్ ఈ రోజు గుండ్లసింగారంలో 286 సంవత్సరాల జయంతి సందర్భంగా సేవాలాల్ గ్రౌండ్లో జయంతి వేడుకలు జరిగాయి. అనంతరం సేవాలాల్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా భోగ్ బండారో కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్పొరేట్ లావుడియా రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మేరా సీతారాం నాయక్ టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాకేష్ రెడ్డి బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోరిక వీరన్న నాయక్. ఎల్ హెచ్ పి ఎస్ వర్కింగ్ జాతీయ అధ్యక్షులు జాటోత్. కిషన్ నాయక్ మాజీ జెడ్పిటిసి గుగులోతు వీరమ్మ గోపి సింగ్ నాయక్ పర్వతగిరి మాజీ జెడ్పిటిసి బానోత్ సింగిలాల్. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్. ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు లావుడియా రాజు నాయక్. భూక్య శ్రావణ్ నాయక్. డాక్టర్ రామ్ లాల్ సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు భూక్య సిద్ధు నాయక్. పూజారి లాలూ నాయక్.పోరిక ఈశ్వర్ సింగ్. భూక్య మురళి నాయక్ నునావత్ జవహర్లాల్ రామ్ చందర్ నాయక్ ధర్మానాయక్ దేవ్ సింగ్ రాందాస్ రమేష్ లావుడియా బిచ్చు నాయక్ రమేష్ చౌక్లా భూక్య మోహన్ నాయక్ వెంకటేష్ తిరుపతి పులి రాజు బిక్షపతి సుమన్ హనుమంతు మంచి నాయక్ ప్రతాప్ శ్రీను నగేష్ ప్రమోద్ శివాని మొదలైన వారు పాల్గొని సేవలాల్ జయంతిని విజయవంతం చేయడం జరిగింది

# కెసిఆర్ ఓటమితో మొదలైన ప్రస్థానం తెలంగాణ గొంతుకగా ఎలా ఎదిగింది చింతమడక చిన్నోడి జీవితంలో ముఖ్య ఘట్టాలు

హైదరాబాద్ నివాస్ న్యూస్

ఫిబ్రవరి 17 గెలుపు, ఓటమి, అవమానాలు, పొగడ్తలు.. అంతా అయిపోయిందని అనుకునే సమయంలో నిప్పురవ్వలా తిరిగి పైకి లేచే తత్వం. కేసీఆర్.. ఈ మూడు అక్షరాలను తెలంగాణ ప్రజలు అంత సులభంగా మర్చిపోలేరు. ఫిబ్రవరి 17వ తేదీ కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ఆయన జీవితంలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలు, ఆసక్తికర విషయాలు మీకోసం. 1954 ఫిబ్రవరి 17వ తేదీన కల్వకుంట్ల రాఘవరావు, వెంకటమ్మ దంపతులకు ప్రస్తుత సిద్దిపేట జిల్లా చింతమడక గ్రామంలో జన్మించారు కల్వకుంట్ల చంద్రశేఖరావు. నిజానికి కేసీఆర్ పూర్వీకులది సిరిసిల్లా జిల్లా నర్మాలా. అయితే అక్కడ మానేరు నదిపై నిర్మించిన జలాశయం కారణంగా భూమిని కోల్పోయిన కేసీఆర్ కుటుంబం, పరిహారం తీసుకుని చింతమడకలో స్థిరపడ్డారు. కేసీఆర్ ప్రాథమిక విద్యభ్యాసం అంతా దుబ్బాకలో జరిగింది. దుబ్బాకలో గురువుల దగ్గర ఉండి విద్యనభ్యసించారు కేసీఆర్. ఆ తర్వాత హైస్కూల్‌లో చదువు కోసం కేసీఆర్ సిద్దిపేట వెళ్లారు. అక్కడ హై స్కూల్ విద్యను పూర్తి చేశారు. 1969లో 14 ఏళ్ల వయసులో ఉన్నప్పుడే ఆయనకు శోభతతో వివాహం జరిగింది. వివాహం తర్వాత సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చరిత్ర, రాజనీతి శాస్త్రం, తెలుగు సాహిత్యంలో బీఏ పూర్తి చేశారు. చదువుకునే రోజుల నుంచే కేసీఆర్‌కు నాయకత్వ లక్షణాలు, రాజకీయంపై ఆసక్తి ఉండేది.

ఓటమితో మొదలైన ప్రారంభం

ఇంటర్ చదువుతున్న సమయంలోనే సంజయ్ గాంధీ స్థాపించిన యూత్ కాంగ్రెస్‌లో చేరాడు. డిగ్రీలో కేసీఆర్ విద్యార్థి నాయకుడిగా ఉండేవాడు. విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా తొలిసారి పోటీ చేసిన కేసీఆర్ ఓటమి పాలయ్యాడు. అయితే ఆ ఓటమి రాజకీయాల్లోకి రావాలన్న కేసీఆర్ ఆశను ఏమాత్రం తగ్గించలేదు. రెట్టించిన ఉత్సాహంతో దూసుకెళ్లారు. ఈ క్రమంలోనే ఎ. మదన్ మోహన్‌తో కేసీఆర్‌కు పరిచయం ఏర్పడింది. డిగ్రీ పూర్తి కాగానే మదన్ మోహన్ దగ్గర శిష్యుడిగా చేరాడు. మదన్ మోహన్‌తో ఏర్పడ్డ సానిహిత్యమే కేసీఆర్‌లో తెలంగాణపై ఆసక్తి మొదలైంది. 1978లో వచ్చిన మధ్యంతర ఎన్నికల్లో మదన్ మోహన్ తరఫున కేసీఆర్ ప్రచారాలు చేపట్టారు. ఆ సమయంలో ఆయన ప్రసంగాలకు ప్రజలు పెద్ద ఎత్తున ఆకర్షితులయ్యారు. 1980లో సంజయ్ గాంధీ మరణం తర్వాత కేసీఆర్‌కి ఏం చేయాలో అర్థం కాలేదు.

సుమారు 13 ఏళ్ల పాటు కాంగ్రెస్‌లో ఉన్న కేసీఆర్ 1983లో ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేయగా ఆ పార్టీలో చేరారు. కేసీఆర్‌లోని నాయకత్వ లక్షణాలు చూసిన ఎన్టీఆర్ 1983లో తొలిసారి సిద్ధిపేట నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. అయితే కేసీఆర్ తన గురువు మదన్‌మోహన్ పై పోటీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ ఎన్నికల్లో మదన్ మోహన్ పై కేవలం 877 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 1985లో సిద్ధిపేట నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి టి. మహేందర్ రెడ్డిపై విజయం సాధించారు. ఆ తర్వా 1987-88 మధ్యలో రాష్ట్ర సహాయ మంత్రిగా పనిచేశారు. కరువు నియంత్రణ మంత్రిత్వశాఖ మంత్రిగా 1988-89 మధ్యలో పనిచేశారు.

1989 నుంచి 1993 వరకు టీడీపీ మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగా కొనసాగారు. 1989లో సిద్ధిపేట నియోజకర్గం నుంచి గెలుపొందారు. 1992లో పబ్లిక్ అండర్‌టేకింగ్స్ కమిటీకి చైర్మన్‌గా ఏడాది పాటు వ్యవహరించారు. 1993లో ఏడాది పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. 1995 నుంచి 96 వరకు పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ సభ్యుడిగా సేవలందించారు. 1997 నుంచి 2000 వరకు రవాణా శాఖ మంత్రిగా పనిచేశారు.

మలుపు తిప్పిన సంఘటన

కేసీఆర్ రాజకీయ జీవితాన్ని 1999 సంవత్సరం మలుపు తిప్పిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 1999లో ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు హయాంలో టీడీపీ మరోసారి అధికారంలోకి వచ్చింది. ఈ సమయంలోనే చంద్రబాబు సీబీఐ మాజీ డైరెక్టర్ విజయరామరావు టీడీపీలో చేరారు. 1999 ఎన్నికల్లో విజయరామరావు ఖైరతాబాద్ నుంచి విజయం సాధించారు. ఆ సమయంలో చంద్రబాబు విజయరామరావుకు మంత్రి వర్గంలో స్థానం కల్పించి కేసీఆర్‌కు డిప్యూటీ స్పీకర్‌గా పదవి ఇచ్చారు.

ఈ కారణంగానే కేసీఆర్ టీడీపీకి రాజీనామా చేశారని చెబుతుంటారు. అయితే కేసీఆర్ మాత్రం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆ పార్టీ నేతలు చెబుతారు. 1991 నుంచి 2001 వరకు డిప్యూటీ స్పీకర్‌గా సేవలందించిన కేసీఆర్. 2001లో టీడీపీ సభ్యత్వానికి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారు. 2003లో న్యూ స్టేట్స్ నేషనల్ ఫ్రంట్ కన్వీనర్‌గా సేవలందించారు. 2004లో 14వ లోక్‌సభ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి గెలుపొంది తొలిసారి ఢిల్లీకి వెళ్లారు. ఆ తర్వాత క్యాబినెట్ హోదాలో కార్మిక మంత్రిగా సేవలందించారు. అయితే 2006 సెప్టెంబర్ 23న లోక్‌షభకు రాజీనామా చేసిన కేసీఆర్ అదే ఏడాది డిసెంబర్ 7న జరిగిన ఉప ఎన్నికల్లో కరీంనగర్ నిజయోకవర్గం నుంచే గెలుపొందారు.

2004 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎంతో కలిసి టీఆర్ఎస్ పోటీ చేసింది. ఈ ఎన్నికల్లో టీడీపీ ఓటమిపాలైంది. ఈ సమయంలో ఎంపీగా గెలిచిన కేసీఆర్, నరేంద్రలు ఇద్దరు యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర మంత్రులుగా పనిచేశారు. రాష్ట్రంలో కెప్టెన్ కాంతారావు, హరీష్ రావు, నాయిని నర్సింహరెడ్డిలకు మంత్రి అవకాశం ఇచ్చారు వైఎస్సార్. అయితే 2006లో కాంగ్రెస్ విధానాలు నచ్చని కేసీఆర్ యూపీఏ నుంచి వైదొలిగి ఎంపీ పదవికి రాజీనామా చేశారు. కరీంనగర్ నుంచే మళ్లీ పోటీ చేసి విజయం సాధించడం విశేషం.

ఇక 2009లో కేసీఆర్ టీడీపీతో చేతులు కలిపారు. తెలంగాణ సాధనే తమ ఏకైక లక్ష్యమని ఇందుకోసం ఎవరితో అయినా పొత్తుకు సిద్ధమని ఆ సమయంలో కేసీఆర్ తేల్చి చెప్పారు. అయితే ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ మరోసారి గెలిచింది. టీడీపీ కూటమి పరాజయం మూటగట్టుకుంది. ఇక ఆ తర్వాత 2009 సెప్టెంబర్ 2వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు. ఆ తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమాన్ని మరోసారి ఉధృతం చేశారు.

కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో

2009 నవంబర్ 29వ తేదీన 'కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో' అన్న నినాదంతో సిద్ధిపేటలో ఆమరణ దీక్షకు సిద్ధమయ్యాడు. ఈ క్రమంలో కరీంనగర్ నుంచి సిద్ధిపేటకు వస్తున్న కేసీఆర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి ఖమ్మం జైలుకు తరలించారు. అరెస్ట్ చేసినా తన దీక్షను కొనసాగిస్తున్నట్లు కేసీఆర్ స్పష్టం చేశారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించడం, ఉస్మానియా విద్యార్థులు సైతం తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేయడం, సకల జనుల సమ్మె విజయవంతంగా సాగడంతో 2009




డిసెంబర్ 9వ తేదీన అప్పటి కేంద్ర హోం మంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

దీంతో కేసీఆర్ దీక్షను విరమించారు. ఆ తర్వాత సీమాంధ్ర నాయకుల ఒత్తిడి, సమైక్యాంధ్ర ఉద్యమం నేపథ్యంలో కొన్ని రోజులు ఆగిన తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 2014లో వేగం పెరిగింది. 2014 ఫిబ్రవరి 18వ తేదీన లోక్‌సభలో తెలంగాణ బిల్లును ఆమోదించారు. ఫిబ్రవరి 20వ తేదీన రాజ్యసభలో కూడా ఈ బిల్లకు ఆమోదం లభించింది. మార్చి 1వ తేదీన రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. దీంతో 2014 జూన్ 2వ తేదీన అధికారికంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

స్వరాష్ట్రంలో

కొట్లాడి సాధించిన తెలంగాణకు తొలి ముఖ్యమంత్రిగా నియమితులై చరిత్రలో చెరగని ముద్ర వేశారు కేసీఆర్. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ 63 స్థానాల్లో విజయం సాధించింది. తెలంగాణ రాష్ట్రాన్ని అధికారికంగా ప్రకటించిన రోజే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం విశేషం. ఇక 2018లో ఆరు నెలల ముందే ఎన్నికలు వెళ్లిన కేసీఆర్ మరోసారి విజయం సాధించారు. ఈసారి స్థానాలు మరింత పెరిగాయి. టీఆర్ఎస్ ఏకంగా 88 స్థానాల్లో గెలిచి విజయ దుందుభిని మోగించింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో మిషన్ భగీరథ, రైతు బంధు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, హరితహారం, టీఎస్ఐపాస్, ఆసార పథకం, రైతుబీమా వంటి అనే సంస్కరణలు తీసుకొచ్చారు. ఇక ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాలేకపోయారు. పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చి దేశ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇద్దామనుకున్న కేసీఆర్ ఆశ ఫలించదు. 2023 డిసెంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవలం 39 సీట్లకే పరిమితమైంది. కాంగ్రెస్ 64 స్థానాల్లో గెలిచి విజయం సాధించింది.

**కొన్ని ఆసక్తికర విషయాలు**

పూర్తి పేరు: కల్వకుంట్ల చంద్రశేఖర రావు

పుట్టిన తేది: 17 ఫిబ్రవరి 1954

జన్మస్థలం చింతమడక గ్రామం, సిద్దిపేట మండలం, మెదక్ జిల్లా (ప్రస్తుతం సిద్దిపేట జిల్లా)

విద్యాభ్యాసం ఓస్మానియా యూనివర్శిటీలో పట్టభద్రుడిగా చదివారు.

భాషలు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ మాట్లాడగలరు.

పుస్తకాలు చదవడం, శాస్త్రం, చరిత్ర పట్ల ఆసక్తి, పద్యాలు చదవడం వంటివి కేసీఆర్ హాబీలుగా చెప్పొచ్చు.

చిత్తశుద్ధితో ఏ పని చేసినా విజయం మీదే!అనే సిద్ధాంతాన్ని కేసీఆర్ ఎక్కువగా విశ్వసిస్తారు.

## విభిన్నంగా 'రాబిన్‌హుడ్' సెకండ్ సింగిల్




ఇప్పటికే ఒక పాటను విడుదల చేసిన రాబిన్ హుడ్ టీం తాజాగా సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు. మొదటి పాట మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే విధంగా సాగింది. రెండో పాటను ప్రయోగాత్మకంగా ప్లాన్ చేశారు. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో గతంలో వచ్చిన 'భీష్మ' సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. దాంతో వీరిద్దరి కాంబోలో ప్రస్తుతం రూపొందుతున్న 'రాబిన్‌హుడ్' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమాలో నితిన్‌కు జోడీగా మొదట రష్మిక మందన్న హీరోయిన్‌గా ఎంపిక అయింది. కానీ పుష్ప 2 సినిమా కోసం ఆమె ఎక్కువ డేట్లు కేటాయించాల్సి రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రాబిన్‌హుడ్ సినిమాలో నితిన్‌కు జోడీగా రష్మిక స్థానంలో శ్రీలీలను నటింపజేశారు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ వారు భారీ బడ్జెట్‌తో నిర్మించారు. ఈ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. సినిమా విడుదల తేదీ సమీపిస్తున్న నేపథ్యంలో అంచనాలు పెంచే విధంగా పాటలను విడుదల చేస్తూ వస్తున్నారు. ఇప్పటికే ఒక పాటను విడుదల చేసిన రాబిన్ హుడ్ టీం తాజాగా సెకండ్ సింగిల్‌ను విడుదల చేశారు. మొదటి పాట మాస్ ఆడియన్స్‌ను ఆకట్టుకునే విధంగా సాగింది. రెండో పాటను ప్రయోగాత్మకంగా ప్లాన్ చేశారు. పాపులర్ బ్రాండ్స్‌ను ఉపయోగించి పాటను ట్యూన్ చేశారు. లిరిక్స్‌లోనూ బ్రాండ్స్‌ను చెప్పడం ద్వారా వినూత్నంగా సెకండ్ పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. ఈ పాటతో సినిమా స్థాయి మరింతగా పెరుతుంది అనే విశ్వాసంను చిత్ర యూనిట్ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ పాటను విడుదల చేశారు. గత ఏడాదిగుంటూరు కారం సినిమాలో మహేష్ బాబుకు జోడీగా శ్రీలీల నటించింది.ఆ సన్నిహిత్యంతోనే శ్రీలీల కోసం రాబిన్ హుడ్ సినిమాలోని ఈ రెండో పాటను మహేష్ బాబు విడుదలచేసి ఉంటారు అని తెలుస్తోంది. మొత్తానికి సూపర్ స్టార్ చేతులమీదుగాపాట రిలీజ్ కావడంతో ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది.

## పుష్పరాజ్ రియల్ ఐకానిక్ సూపర్‌హీరో: కింగ్ నాగార్జున

పుష్ప- పుష్ప 2 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దాదాపు 2100 కోట్ల గ్రాస్ వసూలు చేయడం ఒక సంచలనం. పుష్ప- పుష్ప 2 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దాదాపు 2100 కోట్ల గ్రాస్ వసూలు చేయడం ఒక సంచలనం. అయితే ఈ సంచలనానికి కారణమేమిటో ట్రేడ్ నిపుణులు విశ్లేషిస్తూనే ఉన్నారు. టాలీవుడ్ స్టార్ హీరో, నిర్మాత కింగ్ నాగార్జున పుష్ప ఫ్రాంఛైజీ విజయం వెనక అసలు కారణాలను విశ్లేషించారు. నాగార్జున తన వ్యూస్ ని షేర్ చేసారు. పుష్ప రాజ్ ఒక సూపర్ హీరో పాత్రగా.. ఐకానిక్ పాత్రగా మారాడని నాగ్ అన్నారు. దీని కారణంగా ఈ పాత్ర సోషల్ మీడియాలో గొప్ప ప్రజాదరణ పొందింది. పుష్ప రాజ్ సూపర్ హీరో పాత్రగా మారిపోయాడు. అతడు చాలా చాలా ఐకానిక్. మీమ్స్ లో, స్పూఫ్ లోను ప్రతిచోటా పుష్పరాజ్ ఒక ట్రెండ్ సెట్టర్. ఆ పాత్ర అంత గొప్ప స్థానాన్ని సంపాదించుకుంది. కాబట్టి కేవలం కథ ఇక్కడ ముఖ్యం కాలేదు.. ఒక పాత్రకు దక్కిన ఆదరణ ఇది అని నాగార్జున అన్నారు. ఏ సినిమా



దేశవ్యాప్తంగా పంపిణీకి అర్హమైనది .. ఏది కాదు? అనేది అన్నపూర్ణ స్టూడియోస్ ఎలా నిర్ణయిస్తుంది? అని ప్రశ్నించగా, పుష్ప 2, ఆర్.ఆర్.ఆర్ గురించి నాగ్ ప్రస్తావించారు. కథ ప్రకారం సినిమా తీస్తాం. అది పుష్ప అయినా లేదా ఇటీవల విడుదలైన ఏదైనా సినిమాని తీసుకోండి.. స్థానికత గురించి ఆలోచిస్తాను. ఇక్కడ పుట్టి పెరిగిన డిఎన్.ఏ నుండి సినిమా వచ్చింది. కాబట్టి దర్శకులు కూడా అలాంటివారే. అయితే అది పూర్తిగా తెలుగు సినిమాగానే చేశారని నేను అనుకుంటున్నాను.. అందులో అజయ్ దేవగన్ నటించడం ఉత్తర భారతదేశంలో ఈ సినిమా బాగా ఆడటానికి మరో కారణం అని నాగ్ అన్నారు. తెలుగు మాట్లాడే ప్రేక్షకులు ఏ మంచి సినిమానైనా ఆదరిస్తారు. కాంతారా, లేదా మార్వెల్ సినిమా అయినా ఆదరిస్తారని నాగార్జున అన్నారు. అక్కినేని కుటుంబ యాజమాన్యంలోని చలనచిత్ర నిర్మాణ పంపిణీ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ 50వ వార్షికోత్సవం సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో నాగార్జున ఈ వ్యాఖ్యలు చేసారు.

## ప్రేమించిన వ్యక్తి నుంచి వేధింపులు ఎదుర్కొన్నా: ఐశ్వర్యా రాజేష్

రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యంగా మెప్పించిన ఐశ్వర్య రీసెంట్ గా తన వ్యక్తిగత జీవితం గురించి పలు విషయాలను వెల్లడించింది. ఐశ్వర్యా రాజేష్ సౌత్ సినీ ఇండస్ట్రీలో మంచి హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగమ్మాయి అయిన ఐశ్వర్యా రాజేష్ కోలీవుడ్ కు వెళ్లి అక్కడ వరుస సినిమాలు చేస్తూ స్టార్ డమ్ ను అందుకుంది. రీసెంట్ గా సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో భాగ్యంగా మెప్పించిన ఐశ్వర్య రీసెంట్ గా తన వ్యక్తిగత జీవితం గురించి పలు విషయాలను వెల్లడించింది. చిన్న తనంలోనే తన తండ్రి చనిపోవడంతో అమ్మ ఒక్కరే తమ నలుగుర్ని ఎంతో కష్టపడి పెంచిందని, ఆ క్రమంలో ఆమె ఎన్నో ఇబ్బందులు పడిందని తెలిపింది. అమ్మ కష్టం చూసి ఆమెకు అండగా నిలబడాలని చిన్న వయసు నుంచే పార్ట్ టైమ్ జాబ్స్ చేయడం మొదలుపెట్టిన ఐశ్వర్య క్రమంగా సినిమాల్లోకి వచ్చి అమ్మను చూసుకుంటున్నానని, ఆ



విషయంలో తానెంతో గర్వంగా ఉన్నట్టు అమ్మడు తెలిపింది. లవ్ కంటే బ్రేకప్ అయినప్పుడు ఎక్కువ బాధ కలుగుతుందని, ఆ బాధ నుంచి బయటకు రావడం అంత ఈజీ కాదని, అందుకే దానికే ఎక్కువ టైమ్ తీసుకుంటానని చెప్పిన ఐశ్వర్య తాను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఓ వ్యక్తిని ఇష్టపడ్డానని, అతన్నుంచి ఎన్నో వేధింపులు ఎదుర్కొన్నట్టు వెల్లడించింది. దాని కంటే ముందు కూడా తాను అలాంటి ప్రేమనే చూశానని, రిలేషన్‌షిప్‌లో ఎందుకిలా జరుగుతుందని ఎంతో భయపడినట్టు చెప్తున్న ఐశ్వర్య ప్రస్తుతానికి సింగిల్ గానే ఉన్నానని, గతంలో జరిగిన అనుభవాల వల్ల మళ్లీ ఎవరినైనా ప్రేమించాలంటే ఎన్నో ఆలోచనలొస్తున్నాయని ఐశ్వర్య తెలిపింది. తాను చాలా ఎమోషనల్ అని మళ్లీ మళ్లీ అంత బాధను తట్టుకునే శక్తి తనకు లేదని, ప్రస్తుతం సింగిల్ గా ఉన్నప్పటికీ ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపింది. ఇక కెరీర్ విషయానికొస్తే సంక్రాంతికి వస్తున్నాం హిట్ తర్వాత తనకు అవకాశాలు బాగానే వస్తున్నాయి.

నివాస్ న్యూస్ సినిమా



జ్యోతిరావ్ క్యూట్ ఇన్ శారీ